Telugu Bhakti Pages
www.telugubhakti.com

# శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు

## రాగము - గౌళపంతువరాళి - ఆదితాళము

శ్రీరామ నీనామ మేమి రుచిరా
ఓరామ నీనామ మెంతరుచిరా॥ ॥శ్రీరామ॥

కరిరాజ బ్రహ్లాద తరణిజ విభీషణుల
గాచిన నీ నామ మేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

కదళీఖర్జూరాది ఫలములకన్నను
పతితపావననామ మేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

దధిఘృతమధురస ఫలములకన్నను
పతితపావన నామ మేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

నవరసపరమాన్న నవనీతములకంటె
అధికమౌ నీనామ మేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

సారము లేని సంసారమునకు సం
తారకమగు నామమేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

తుంబురునారదుల్ డంబుమీఱంగ గా
నంబుచేసెడి నామమేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

అరయ భద్రాచల శ్రీరామదాసుని
నేలిన నీనామ మేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/